# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఖమ్మం - వరంగల్ - నల్గొండ

గురువారం, 13 ఆగష్టు 2026




## మోతేలో దారుణం..

- దంపతులను హతమార్చి పూడ్చివేత?
- నాట్లు వేసే కూలీల సమాచారంతో వెలుగులోకి ఘటన
- మృతులు బీక్యాతండాకు చెందిన నాగు, బూబాగా గుర్తింపు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహా

6

## పప్పుల మిల్లులో పేకాట

- తొమ్మిది మంది పట్టుకొన్న తల్లాడ పోలీసులు
- 18,350 నగదు, 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

తల్లాడ, ఆగస్టు 12 (నినాదం)

తల్లాడలో ధారా శ్రీను పప్పుల మిల్లులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు పట్టుకున్నారు. పేకాట స్థావరంపై దాడి నిర్వహించిన పోలీసులు నిందితుల వద్ద ఉన్న రూ.18,350 నగదుతో పాటు ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎస్ ఐ వెంకట క్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



ఉపాధ్యాయుల సమస్యలు

## పరిష్కరించాలి

- పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి
- 29 డిమాండ్లతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కార్యాచరణ
- ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళ్ళాలి అని తల్లాడలో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డికి వినతి

3



సంపదను కార్పొరేట్లకు

## దోచిపెడుతున్నారు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

5

# నాడు ఆద్యం నేడు నేరం

సిండికేటు సేటు.. కొత్త గీటు గీసిన బంగారు రాజు..

వ్యవస్థను తప్పుదో పట్టిస్తున్న వ్యవస్థాపకుడు

- అన్ని శాఖలకు కరెన్సీ అలవాటు చేసిన ప్రబుద్ధుడు
- తప్పులు తప్పించుకునేందుకు తప్పుడు ఫిర్యాదు...?



## ఆటోలో మద్యం డోర్ డెలివరీకి పునాది

ఇల్లందు, ఆగస్టు 12 (నినాదం)

"సిండికేట్ అంటే కొండపల్లి గణేష్... గణేష్ అంటే సిండికేట్" అనే విధంగా దాదాపు రెండు దశాబ్దాల పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇటీవల రాష్ట్రస్థాయిలో మారుమోగిన పేరు ఇది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గల్లీలో సిండికేట్ గురించి చర్చించుకున్నా ఏ వైన్స్ దగ్గర మాట్లాడినా వినిపించే ఒకే ఒక్క పేరు సిండికేట్ గణేష్ అలియాస్ బంగారు రాజు. ఆ స్థాయిలో తన ఇంటి పెన్నే మరిపించే విధంగా మర్చిపోయారా సిండికేట్ నడిపించి సిండికేట్ గణేశ్ అలియాస్ బంగారు రాజుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన సిండికేట్ వ్యవస్థాపకుడు గత రెండు మూడు రోజులుగా సిండికేటుతో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని, క్వార్టర్ బాటిల్లో నీళ్లు కలిపి కల్తీ మద్యాన్ని మద్యం ప్రియులకు అందజేస్తున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని ప్రకటనలను విడుదల చేయడం చూసిన వారంతా నవ్వుకుంటున్నారు.



ఖమ్మం ప్రతినిధి,ఆగస్టు 12:(నినాదం )

జాప్యం లేకుండా పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్లు

## మంజూరు చేయండి

- టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్
- అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్‌కు టిజేఎఫ్ వినతి

5

గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు టియుడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు.

# నాడు ఆద్యం పోసి..

# నేడు నేరమట..!!

## సిండికేటు సేటు.. కొత్త గీటు గీసిన బంగారు రాజు..

- ఆటోలో మద్యం డోర్ డెలివరీకి పునాది
- వ్యవస్థను తప్పుదో పట్టిస్తున్న వ్యవస్థాపకుడు
- అన్ని శాఖలకు కరెన్సీ అలవాటు చేసిన ప్రబుద్ధుడు
- తప్పలు తప్పించుకునేందుకు తప్పుడు ఫిర్యాదు...?
- గణేష్ ప్రకటనతో నవ్వుకుంటున్న జనాలు
- రాష్ట్రవ్యాప్తంగా ఇల్లందు పరువు తీశాడంటూ ప్రజల అసహనం
- తీవ్ర చర్చనీయాంశంగా మారిన గణేష్ ఫిర్యాదులు....

**"సిండికేట్ అంటే కొండపల్లి గణేష్... గణేష్ అంటే సిండికేట్" అనే విధంగా దాదాపు రెండు దశాబ్దాల పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇటీవల రాష్ట్రస్థాయిలో మారుమోగిన పేరు ఇది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గల్లీలో సిండికేట్ గురించి చర్చించుకున్నా ఏ వైన్స్ దగ్గర మాట్లాడినా వినిపించే ఒకే ఒక్క పేరు సిండికేట్ గణేష్ అలియాస్ బంగారు రాజు. ఆ స్థాయిలో తన ఇంటి పేన్నే మరిపించే విధంగా మర్చిపోయారా సిండికేట్ నడిపించి సిండికేట్ గణేశ్ అలియాస్ బంగారు రాజుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన సిండికేట్ వ్యవస్థాపకుడు గత రెండు మూడు రోజులుగా సిండికేటుతో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని, క్వార్టర్ బాటిల్లో నీళ్లు కలిపి కల్తీ మద్యాన్ని మద్యం ప్రియులకు అందజేస్తున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని ప్రకటనలను విడుదల చేయడం చూసిన వారంతా నవ్వుకుంటున్నారు.**

**ఇల్లందు,ఆగస్టు 12 ( నినాదం) :**

**దశాబ్దన్నర కాలంగా సిండికేట్‌పై ఏక చత్రాధిపత్యం..**

దొంగే దొంగ దొంగ అన్న చందంగా గణేష్ వ్యవహార శైలి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. సిండికేట్కు పురుడు పోసిన కొండపల్లి గణేష్ నేడు ఇల్లందులో జరుగుతున్న మద్యం సిండికేట్ వ్యవహారంపై అమాయకంగా మాట్లాడడంతో పాటు ప్రకటన విధులు విడుదల చేయటం హాస్యాస్పదంగా ఉంది. ఇల్లందుతోపాటు తనకు పరిచయాలు ఉన్న ఖమ్మం కొత్తగూడెంలో సైతం సిండికేట్ పై దశాబ్దన్నర కాలంగా ఇల్లందు సిండికేట్ సృష్టికర్త గణేష్ తన హవాను కొనసాగించాడు. లాటరీ పద్ధతిలో ఎవరికి మద్యశీ దుకాణాలు వచ్చిన వారిని మంచిగా చేసుకొని లాభాల ఆశ చూపి, ఆయన కండిషన్లకు అంగీకరించకుండా సొంతగా దుకాణం నడిపిస్తే వారి సరుకు అమ్ముడు పోకుండా ఎం ఆర్ పి కంటేతక్కువ ధరలకు విక్రయించి వారికి దారికి తెచ్చుకుని వారిని చేసుకొని లాభాలు చూపించి. ఇలా ఇల్లందులో ప్రారంభమైన మద్యం సిండికేట్ వ్యవస్థ అంచలంచలుగా రెండు ఉమ్మడి జిల్లాలకు పాకేల చేసిన మద్యం సిండికేట్ వ్యవస్థాపకుడు మద్యం సిండికేట్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటం మారుతున్నారని ప్రకటన విడుదల చేయడం చూసి నవ్వుకుంటున్నారు.

**మద్యాన్ని ఆటోలో డోర్ డెలివరీకి పునాది వేసిన గణేష్**

సిండికేట్ వ్యవస్థకు పురుడు పోసిన కొండపల్లి గణేష్ ఏకంగా మందును ప్రజల వద్దకే పాలన అన్న విధంగా మద్యం బాబుల వద్దకి అందుబాటులోకి ఉండే విధంగా మండలంలో వివిధ ప్రాంతాల్లో బెల్ షాప్ నిర్వాహకులు ఇంటి వద్దకే ఆటోల ద్వారా మద్యాన్ని సరఫరా చేసిన ఘనుడు గణేష్. ఐదారు ఆటోలను పెట్టి మద్యాన్ని నేరుగా విక్రయదారులకి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయటం ఈయన సిండికేట్ వ్యవస్థలో కీలకమైన ఘట్టం ఇది.

**అన్ని రంగాల వ్యవస్థలక కరెన్సీ కట్టలు పంపిణీ...**

తను నిర్వహిస్తున్న సిండికేట్ మద్యం వ్యాపారానికి ఎవరు అడ్డు చెప్పవద్దని ముందుగా ఎక్సైజ్ పోలీసులకు, సాధారణ పోలీసులకు కరెన్సీ కట్టలను పంపిణీ చేయడం ప్రారంభించారు. ఇదే తరహాలో తన వ్యాపారాన్ని ప్రచురితం చేయకుండా ఉండేందుకు మీడి యా నిర్వాహకులకు యాడ్స్ సర్కులేషన్ రూపంలో నగదు చెల్లింపు చేశారు. ఇక తన వ్యాపారానికి అండదండలుగా ఉండాలన్న ఉద్దేశంతో స్థానికంగా ఉన్న రాజకీయ పెద్దలకు సైతం ప్రజా ప్రతినిధులకు సైతం వారి పార్టీ అవసరాల నిమిత్తం సభలు సమావేశాలు నిమిత్తం అయ్యే ఖర్చులను తన మద్యం సిండికేట్ ద్వారా వచ్చే లాభాల్లో నుంచి ఇచ్చేవాడు. ఈ మూడు శాఖలకు ఇతర వ్యవస్థలకు నగదును ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది సిండికేట్ గణేశానని చెప్పనక్కర్లేదు. ఇదంతా తనకేం తెలియదు అన్నట్టుగా తానేం చేయలేదన్నట్టుగా తిరిగి అమాయకుడిలా తనకు డ్రా ద్వారా వచ్చిన దుకాణాలను ఎవరో గుంజుకున్నారని ఎమ్మార్పీ ధరలకు తనని మద్యం వ్యాపారం చేయటం లేదని ప్రకటనలు విడుదల చేయటం ఆయన అవివేకానికి నిదర్శనంగా నిలుస్తుంది. వాస్తవానికి ప్రస్తుత సిండికేట్ నిర్వాహకులకు ఆయనకు మధ్య ఒప్పందాల్లో తేడాలు రాజకీయ లబ్ధిలో మోసం జరిగిందన్న ఉద్దేశంతో పాటు తన వ్యక్తిగత ఆర్థిక లాభనష్టాల విషయంలో జరిగిన చర్చ నుండి అందర్నీ తప్పుదోవ పట్టించేందుకు ఈ ప్రకటన తమ వీడియోల వ్యవహారం ఈ స్వీకారం చుట్టాడని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**పాఠశాల నిర్వాహకుడి అండదండలపై అనుమానాలు...?**

కొండపల్లి గణేష్ అలియాస్ సిండికేట్ గణేష్ అలియాస్ బంగారు రాజు అని ముద్ర వేయించుకున్న వ్యక్తికి ఓ పాఠశాల నిర్వాహకుడి అండదండలు పుష్కలంగా ఉన్నాయని పట్టణంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఈ వ్యక్తి నిత్యం క్యాంపు కార్యాలయం వద్ద తన అనుచరులతో ఎమ్మెల్యే కు సన్నిహితంగా ఉంటున్నట్టుగా వ్యవహరిస్తూనే ఇక్కడ జరుగుతున్న అంశాలన్నింటిని సిండికేట్ గణేష్ కి చేరవేస్తున్నారని గుసగుసలాడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఈ వ్యక్తికి అండగా ఉండి చైర్మన్ పీఠానికి తన వంతు సహకరిస్తానని గణేష్ తో ఉన్న ఉన్న సత్సంబంధాలు ఆర్థిక లావాదేవీలు దృష్టిలో పెట్టుకొని పూర్తి సహాయ సహకారాలు అందించారని నేడు తన వ్యవహారం పూర్తిగా బయటపడటంతో అదే తరహాలో ఎక్కడ తనకేం తెలియదు అన్నట్టుగా గణేష్ గురించి చర్చించుకుంటున్న తీసుకుంటే నిర్ణయాలకు సంబంధించిన విషయాలను చేరవేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీన్నిబట్టి తమ ఎమ్మెల్యేకి వెన్నుపోటు దారులు ముసుగు కప్పుకొని అనుచర వర్గంగా తిరుగుతున్నారేమోనని నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం అవుతుంది.

## నానో యూరియాతో రైతులకు కలుగు ప్రయోజనాలు

- తక్కువ మోతాదుతో మెరుగైన పోషక వినియోగం
- సాగు ఖర్చు తగ్గించే అవకాశం
- మండల వ్యవసాయ అధికారి ఎండీ తాజుద్దిన్

**తల్లాడ, ఆగస్టు 12(నినాదం )**



రైతులు సాగులో ఎదుర్కొంటున్న అధిక ఎరువుల ఖర్చును తగ్గించడంతో పాటు పంటలకు అవసరమైన నత్రజని పోషకాన్ని సమర్థవంతంగా అందించేందుకు నానో యూరియా ఎంత గానో ఉప యోగ పడుతుంది అని దీని వినియోగంపై వ్యవసాయశాఖ అధికారి తాజుద్దిన్ రైతులకు అవగాహన కల్పించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా కాకుండా, పంట అవసరాన్ని బట్టి నత్రజని పోషకాన్ని అందించే ఫోలియర్ స్ప్రే ఎరువుగా నానో యూరియాను ఉపయోగిస్తున్నారు.

**తక్కువ మోతాదు.. ఆకుల ద్వారా పోషకం**

నానో యూరియాను నీటిలో కలిపి పంట ఆకులపై పిచికారీ చేయడం ద్వారా నత్రజని పోషకాన్ని అందించవచ్చు.అని ఆకుల ద్వారా పోషకాలు గ్రహించబడటంతో పంట పెరుగుదల, ఆకుల పచ్చదనం, మొక్కల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు

**రైతులకు ఖర్చు తగ్గే అవకాశం**

సంప్రదాయ యూరియాను ఎక్కువ మొత్తంలో పొలంలో వేయాల్సి ఉండగా, నానో యూరియాను తక్కువ పరిమాణంలో పిచికారీ చేయడం వల్ల ఎరువుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీంతో ఎరువుల కొనుగోలు, రవాణా, పొలంలో వినియోగానికి సంబంధించిన ఖర్చులు కొంతమేర తగ్గే అవకాశం ఉంటుంది. పంట దిగుబడిపై ప్రభావం పంట రకం, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, పిచికారీ సమయం వంటి అంశాలను బట్టి నానో యూరియా ప్రభావం మారుతుంది. అందువల్ల వ్యవసాయశాఖ లేదా సంబంధిత సాంకేతిక సిబ్బంది సూచనల మేరకు సరైన మోతాదులో, సరైన దశలో పిచికారీ చేయడం ముఖ్యమణి తెలిపారు విచక్షణతో వినియోగం అవసరం. నానో యూరియాను సంప్రదాయ యూరియాకు పూర్తిగా ప్రత్యామ్నాయంగా భావించకుండా, పంటకు అవసరమైన మొత్తం పోషకాలను సమగ్రంగ పరిగణనలోకి తీసుకుని వినియోగించాలి. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగాన్ని నిర్ణయించుకోవడం ద్వారా రైతులు అనవసరమైన ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. రైతులు యూరియా వినియోగంపై అవగాహన పెంచుకుని, వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తే ఎరువుల వినియోగంలో సమర్థత పెంచడంతో పాటు సాగు ఖర్చును నియంత్రించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.



## కొడవటి మెట్ట గ్రామ పంచాయతీలో బ్లీచింగ్ శానిటేషన్

- గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
- సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా నియంత్రణ చర్యలు

**తల్లాడ, ఆగస్టు 12(నినాదం )**

గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుభ్రతను మెరుగుపరచడం,సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం లక్ష్యంగా బ్లీచింగ్ పౌడర్‌తో శానిటేషన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమల రావు గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకట లక్ష్మి చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో దోమల పెరుగుదల, దుర్వాసన సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ చర్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గ్రామంలోని డ్రైనేజీలు, చెత్త నిల్వ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రపరిచే పనులు నిర్వహించారు. దీంతో దోమల లార్వా పెరుగుదల తగ్గి, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నియంత్రణకు సహాయపడుతుందని పంచాయతీ సెక్రటరీ తెలిపారు.

పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రధాన వీధులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడంతో గ్రామం శుభ్రంగా మారింది. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించడం పట్ల పంచాయతీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. బ్లీచింగ్ శానిటేషన్ వంటి చర్యల ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచిస్తున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తల్లాడ, ఆగస్టు 12 (నినాదం)**



11 కేవీ అంజనాపురం ఫీడర్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ విషయాన్ని తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు. మరమ్మతు పనుల కారణంగా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకటగిరి, రామ చంద్రపురం, గాంధీనగర్ తండా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ లైన్లలో మరమ్మతు పనులను సురక్షితంగా, త్వరితగతిన పూర్తి చేసేందుకు ఈ అంతరాయం అనివార్యమని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## ఆగస్టు 14న నర్వనేని సత్యనారాయణ

# 5వ వర్ధంతి సందర్భంగా సెమినార్

వైరా, ఆగస్టు 12( నినాదం): సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, రైతు సంఘం నేత, మాజీ ఎంపీటీసీ సభ్యులు కామ్రేడ్ నర్వనేని సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 14న ముసలిమడుగులో సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు.

"భారత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వలన దేశంలో వ్యవసాయ రంగంపై ప్రభావం" అనే అంశంపై జరిగే సెమినార్‌లో హైదరాబాద్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, చైతన్య సేద్యం పుస్తక సంపాదకులు డాక్టర్ హరిబండి ప్రసాద్ రావు, సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లాకార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు పాల్గొని ప్రసంగించనున్నారని, జిల్లా, డివిజన్, మండల నాయకులు కూడా పాల్గొని వ్యవసాయ రంగంపై స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రభావం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నారని, భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. దివంగత నేత నర్వనేని సత్యనారాయణ రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడిన సీనియర్ నాయకుడని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రైతాంగ సమస్యలపై చర్చలు,ఉద్యమాలు మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులు, సిపిఐ(ఎం) శ్రేణులు, ప్రజలు, సత్యనారాయణ



అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు.బుధవారం కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు లతో కలిసి సెమినార్ జరిగే స్థలం మరియు నర్వనేని సత్యనారాయణ స్థూపం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, భూక్యా విజయ, నర్వనేని సత్యనారాయణ కుమారులు నర్వనేని వెంకట్రావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులపై ఐక్యంగా పోరాడాలి

**దమ్మపేట/వైరా, ఆగస్టు 12(నినాదం):**

దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం మాజీ అఖిల భారత కార్యదర్శి, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రఘు మాట్లాడుతూ.. ఏచూరి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా, సీపీఎం పూర్తికాల కార్యకర్తగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన తీరును కొనియాడారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్ట్ అయినా వెనకడుగు వేయకుండా ఇందిరాగాంధీ విధానాలపై గట్టిగా విమర్శలు గుప్పించి మేధావులను ఆకర్షించారన్నారు. రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా ప్రజల ఆకాంక్షల కోసం సేవలందించారని గుర్తుచేశారు. దేశాభివృద్ధి అంటే కార్పొరేట్ల అభివృద్ధి కాదు.. సామాన్య ప్రజల అభివృద్ధి అని నొక్కి చెప్పిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ప్రమాదంలోకి నెడుతోందని మండిపడ్డారు. కార్మికులు, రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తూ




తెచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవాలంటే ఏచూరి చూపిన మార్గమే శరణ్యమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యవతి, ఈశ్వరమ్మ, సత్యవేణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళి : భూక్యా వీరభద్రం**

ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి కార్యక్రమం సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, లౌకికవాదానికి విశేషమైన సేవలు అందించారని అన్నారు. దేశంలో మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేసేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, యువత హక్కుల కోసం సీతారాం ఏచూరి సాగించిన పోరాటానికి గులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, భూక్యా శామ్య, భూక్యా విజయ, దేవబత్తిని వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి
- 29 డిమాండ్లతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కార్యాచరణ
- ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళ్ళాలి అని తల్లాడలో ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డికి వినతి




**తల్లాడ, ఆగస్టు 12 (నినాదం):**

పాఠశాల విద్య, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు కమిటీ తెలిపింది. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వం ముందుంచిన ప్రధాన డిమాండ్లలో పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ (వేతన సవరణ)ను వెంటనే ప్రకటించి 01-07-2023 నుంచి అమలు చేయడం, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల డీఏలను వెంటనే విడుదల చేయడం, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించడం ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను అవసరమైన మేరకు భర్తీ చేయాలని, డీఈఓ, ఈఓ, ఎంఈఓ తదితర కార్యాలయాల్లో సర్వీస్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తగిన సిబ్బందిని నియమించాలని కోరింది.

టెట్ తదితర పరీక్షల నిర్వహణలో న్యాయబద్ధమైన విధానాలను పాటిస్తూ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈహెచ్‌సీటీ పథకంలో మార్పులు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కమిటీ కోరింది. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష తదితర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, బదిలీల సమయంలో స్పౌజ్, దివ్యాంగులు, ఇతర ప్రత్యేక కేటగిరీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలలు, గురుకులాల సమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయడంతో పాటు విద్యారంగంలో ఎన్జీవోల పేరుతో జరుగుతున్న కార్యకలాపాలను నియంత్రించాలని డిమాండ్ చేసింది.

**ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి**

ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం సాధ్యం కాదని యూఎస్పీసీ పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరింది. బోధనేతర పనులను తగ్గించి ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బోధనపై దృష్టి సారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. విద్యా సంవత్సరం సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలనుపరిష్కరించాలని యూఎస్పీసీ డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది. ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించడంతో పాటు, ఆగస్టు 29న రాష్ట్ర రాజధానిలో భారీ ధర్నా చేపట్టనున్నట్లు కమిటీ ప్రకటించింది. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్న యూఎస్పీసీ, ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో షేక్ లాల్ సయ్యద్ తాలూరి శ్రీనివాసరావు ఇమ్మానియేల్ రాజు రఫీ వెంకట కిషోర్ కడాలి జగదీష్ఇందుప్రియ ప్రగతి కుమారి మురళీకృష్ణ రామకృష్ణ స్వామి మల్లయ్య స్వరాజ్యలక్ష్మి వింధ్యాధర రత్నకుమారి గోపాల్ పద్మ పాషా తస్రునిషా తదితరులు పాల్గొన్నారు



## చావా నాగేశ్వరరావు భౌతికకాయానికి నివాళు లర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

**వైరా, ఆగస్టు 12( నినాదం):**

వైరా మున్సిపాలిటీ 9వ వార్డు రాజశేఖర్‌నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చావా నారాయణరావు చిన్న కుమారుడు చావా నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, పోలూరి సైదులు, వనమా చంద్రశేఖర్, ముదిగొండ మహేష్, వై.వి. వెంకటేశ్వరరావు, గద్దె పూర్ణ, మేదరమెట్ల పూర్ణయ్య తదితరులు ఉన్నారు.

## సచిన్ సావంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి,ఆగస్టు 12(నినాదం)**



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు తదితర విషయాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం, పార్టీ నాయకత్వం సహకారంతో మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.




## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు**

**డోర్నకల్ /మరిపెడ (నినాదం)**

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) దేశవ్యాప్తంగా మరియు తెలుగు రాష్ట్రాలలో ఆగస్టు 10 నుండి 15 వరకు 'హర్ ఘర్ తిరంగా' ( ప్రతి ఇంటిపై జాతీయ జెండా) కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగానే మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇది పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాకుండా ప్రజలలో దేశభక్తిని పెంపొందించే విధంగా చూడాలని బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రజల్లో దేశభక్తిని ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తీర్గ ఇంచార్జ్ శ్రీ రామోజీ నాగరాజు,బిజెపి పట్టణ అధ్యక్షురాలు భూక్యా లింగం మంగమ్మ నాయక్, మరిపెడ మండల అధ్యక్షులు గంగాధర్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్యా సుధాకర్ నాయక్,జగన్ నాయక్,బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ జక్కుల నాగరాజు,బింగి రమేష్, పాకాల రఘురాం శర్మ, కాంతమ్మ,రేఖ అశోక్, విద్యార్థులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ 93.4% పూర్తి : తహసిల్దార్

**మునుగోడు, ఆగస్టు 12 (నినాదం):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియా లో భాగంగా, కొన్ని ప్రాంతాలలో డిజిటైజేషన్ లేదా ఎన్యుమరేషన్ సర్వే కీలక దశలకు చేరుకుంది. ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం, ఓటర్ జాబితా ప్రక్షాళన పారదర్శకంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా, మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 93.4% పూర్తయినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 30, 503 మంది ఓటర్లకు గాను 28,489 మంది ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి అయ్యాయని అన్నారు. 143 మంది మృతులు,1, 712 మంది ఇతర ప్రాంతాలకు తరలిన వారు,125 మంది డబల్ ఓటర్లు, 34 మంది అందుబాటులో లేని వారు గా గుర్తించడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణ గర్వించదగ్గ రైతు కవి గంగుల శాయిరెడ్డి

**"కాపు బిడ్డ" వ్యాస సంపుటి ఆవిష్కరించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె.చిన్నారెడ్డి**



**యాదాద్రి భువనగిరి ఆగస్టు 12 నినాదం**

తెలంగాణ ప్రాంతం నుంచి రైతు నేపథ్యంగా గొప్ప కవిత్వం రాసిన ఘనత కాపుబిడ్డ కవి గంగుల శాయిరెడ్డి కి దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె.చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పరిసర గ్రామం రామకృష్ణా పురం లోని అమేయ కృషి వికాస కేంద్రం లో జరిగిన కాపుబిడ్డ సాహిత్య సమాలోచన వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతాన్ని సాహిత్య పరంగా సురవరం ప్రతాప రెడ్డి లాంటి వాళ్ళు ఎంతో కృషి చేసి గొప్ప గుర్తింపును తెచ్చారని అన్నారు. గంగుల సాయిరెడ్డి కవి ఆంధ్ర మహాసభలు నడుస్తున్న కాలంలో రాసుకున్న కవిత్వం కాపు బిడ్డ గా తీసుకు వచ్చారన్నారు. మరుగున పడుతున్న ఇలాంటి సాహిత్యాన్ని సాహిత్య సదస్సులు నిర్వహించి ఇలా ఓ పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమ న్నారు. ఇందుకు ఆచార్య గంటా జలంధర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమేయ కృషి వికాస కేంద్రం నిర్వాహకులు జిట్టా బాలరెడ్డి, జ్యోతి దంపతులు, భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, నాయకులు ప్రమోద్ కుమార్, రమేష్, పసుపు నూరి నాగభూషణం, వివేరా వెంకటరెడ్డి, రామకృష్ణాపురం సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, సిద్ధగౌని సుదర్శన్, భరత్ కుమార్, సంజీవ్ కుమార్ రెడ్డి, అజయ్ యాదవ్, శివాజీ, అమృత రెడ్డి, మంత్రి మల్లేష్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, శాయిరెడ్డి అల్లుడు కొండల్ రెడ్డి...కుటుంబ సభ్యులు సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తేజ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం సభ్యులు జె. చిన్నారెడ్డి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సాహిత్య వేత్తలకు సత్కరించి కథ సంపుటి పుస్తకాలను బహూకరించారు.



## క్రీడా దుస్తులు వితరణ

**చిలుకూరు ఆగస్టు 12( నినాదం )**

పాలే అన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు 48000/ వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ దుస్తులను అందించడం చాలా అభినందనీ యమని పాఠశాల ప్రధానోపాధ్యా యులు పిల్లుట్ల వీరస్వామి అన్నారు. దాతలు శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని చేపూరి స్వాతి, రిటైర్డ్ ఏఎస్ఐ పల్లా భద్రారెడ్డి గార్ల చేతుల మీదుగా ఈ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ మండవ జయమ్మ, ఎ ఎ పి సి చైర్మన్ నాగలక్ష్మి , ఉపాధ్యాయులు సీతా రాం రెడ్డి,అనంతరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వీరబాబు, శాంతా సునీత కుమారి, కాశీనాథ్, రామ నరసింహారావు, మల్లేశ్వర రావు, జగన్మోహన్, నాగేశ్వరరావు. ఆసిఫ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యతపై అవగాహన

**కాటారం, ఆగస్టు 12( నినాదం):**

మండలంలోని గంగారం మోడల్ స్కూల్లో రెవల్యూషనరీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు దేశభక్తి, ఐక్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై శ్రీనివాస్, ఎస్సై-2 మహేష్, ప్రిన్సిపాల్ గోవర్ధన్, నిర్వాహకుడు శ్రీకాంత్ హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తిరంగ జెండా దేశ సమగ్రత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ భారతీయత ప్రజలందరినీ ఏకం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యత, సోదరభావంతో మెలుగు తూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయా లని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట

**ఆలేరు, ఆగస్టు 12(నినాదం):**

మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. స్వయం సహాయక సంఘాల మహిళలు కుటుంబ సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు, సమా జం అభివృద్ధి చెందుతా యని, అందుకే వారి ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంద న్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచితంగా వివిధ ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి రావడం వల్ల



మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. అవసరమైన వారు సకాలంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

## క్రషర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని

# గ్రామస్తుల ఆందోళన

**వలిగొండ, ఆగస్టు 12 (నినాదం):**

రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా నిర్మించనున్న క్రషర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని మండలంలోని పహిల్వాన్ పురం రైతులు, గ్రామస్తులు గ్రామపంచాయతీ ముందు ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. బుధవారం మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో పంట పొలాల మధ్య క్రషర్ మిషన్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ, పాలకవర్గం అనుమతి ఇవ్వడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా క్రషర్‌కు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో ఇప్పటికి మూడు సార్లు గ్రామ సభలు నిర్వహించి, క్రషర్ మిషన్ వద్దని ప్రజలు, రైతులు స్పష్టంగా అభ్యంతరం తెలిపినప్పటికీ, తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడం ఏమిటని రైతులు నిలదీశారు. క్రషర్ మిషన్ కారణంగా వెలువడే దుమ్ము, ధూళితో పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని, పంట పొలాలే తమ జీవనాధారమని తెలిపారు. మా పంట పొలాలను నాశనం చేసే క్రషర్



మిషన్ మాకు వద్దని రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా అనుమతి ఇవ్వడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే క్రషర్ నిర్మాణానికి అనుమతులను రద్దు పరిచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి, శ్రీశైలం రెడ్డి, సునీత సత్తిరెడ్డి, కలమ్మ మల్లారెడ్డి, విమల వెంకట్ రెడ్డి, పద్మ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ, లక్ష్మి బుచ్చిరెడ్డి, దుబ్బ రమేష్, బాల నర్సమ్మ, పల్లపు అంజమ్మ, కనకమ్మ శీను, సత్తిరెడ్డి, వెంకట్ రెడ్డి, జంగారెడ్డి, కిరణ్ రెడ్డి, దుర్గమ్మ, సరిత, శారద, వట్టిపల్లి స్వామి, పైళ్ల మోహన్ రెడ్డి, పైళ్ల మల్లమ్మ, పల్లపురి రాములు, యాదయ్య, జలంధర్ రెడ్డి, అండమ్మ వెంకట్ రెడ్డి, లక్ష్మమ్మ, వనగంటి నరేష్, బండారి లక్ష్మమ్మ, ఏనుగు లింగారెడ్డి, మద్ది పుట్టారెడ్డి, భారతమ్మ, శ్యామల శైలజ రమేష్, సుజాత, పల్లపు నర్సింహ, పద్మ, మంగమ్మ తదితర రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు, ఆగస్టు 12(నినాదం):**

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆలేరు మండలం కొలనుపాక, బైరంనగర్, యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డిగూడెం, మాసాయిపేట, బొమ్మలరామారం మండలంలోని సోలిపేట గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే.. కష్టకాలంలో ప్రభుత్వం తరఫున, తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయం పంటలతో నష్ట నివారణ

**నూతనకల్,ఆగస్టు 12 (నినాదం):**

ఎల్ నినో ప్రభావంతో ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో వర్షాపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు విధానాలను అవలంబించాలని మండల కేంద్రం బుధవారం ఉమాదేవి ఫంక్షన్ హాల్లో ఉమ్మడి మండల మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డీపీఆర్ఓ సన్యాసయ్య మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో పంట కు ఎదురయ్యే సమస్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పంట ఎదుగుదలకు అను సరించాల్సిన యజమాన్య పద్ధతులపై మహిళ రైతులకు సూచనలు, సలహాలు అందించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపీక,నీటి వినియోగం,పోషక యజమాన్యంపై రైతులు ముందస్తు ప్రణాళిక రూపొందిం చుకోవాలని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో డీపీఎం లక్ష్మీనారా యణ, మద్దిరాల,నూతనకల్ మండలం ఎమ్మెస్ అధ్యక్షురాలు రేనా, సరిత, ఎఫ్పిసి చైర్మన్ అనసూయ, ఏపిఎం ఝాన్సీ,శ్రీనివాస్,డిఆర్డిఏ, ఏపీఎం సైదయ్య, వెంకన్న, సంఘ బంధం సభ్యులు, మహిళా రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పతంగి డిజైన్ పోటీలో బాలికలు, యువతులు పాల్గొనాలి

**పతంగులను ప్రదర్శిస్తున్న నీలం పద్మ, విద్యార్థులు**

**ఆలేరు, ఆగస్టు 12(నినాదం):**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేరా తుఝే సలాం రాష్ట్రీయ పతంగ్ డిజైన్ పోటీని బుధవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ బాలికలు, యువతులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంగి దారం మీ చేతిలోనే ఉంది, ఆకాశమే కాన్వాస్ మీ ఊహలకు రెక్కలు ఇవ్వండి అంటూ 12 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల బాలికలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనే వారు తమ సృజనాత్మకతతో పతంగులను స్వయంగా డిజైన్ చేసి, సంబంధిత వివరాలను అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీకి పంపించాలని సూచించారు. పోటీలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.1 లక్ష, ద్వితీయ బహుమతి రూ.50 వేలు, తృతీయ బహుమతి రూ.25 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు అందజేస్తారని తెలిపారు. పతంగి డిజైన్ చేసిన బాలికలు, యువతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నీలం పద్మ సూచించారు. యువతులు తమ ప్రతిభను చాటుకునేందుకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏకశిలా హైస్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా, ఉపాధ్యాయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు

- పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి
- ప్రజా వ్యతిరేక ప్రభుత్వ మార్పుకు పోరాడుదాం
- గిరిజనుల సాగుభూములకు పట్టాలు మంజూరు చేయాలి
- భూమి లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**ములకలపల్లి, ఆగస్టు 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ సంపదను, ప్రకృతి వనరులను ఆదానీ, అంబానీ వంటి కొద్దిమంది కార్పొరేట్ పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా విమర్శించారు. సిపిఐ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ములకలపల్లి మండల కేంద్రంకు చేరుకుంది. అంతరం ప్రజా ప్రదర్శన నిర్వహించి ములకలపల్లి ప్రధాన సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పత్తి, మొక్కజొన్న, వరి, మిర్చి, పామాయిల్ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ఢిల్లీ పోరాటంలో వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయినా పాలకుల్లో చలనం లేదని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం రైతు, కార్మిక, యువజన, మహిళా వ్యతిరేక ప్రభుత్వమని, దీనిని గద్దె దించడమే లక్ష్యంగా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ, బంజరాయి భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు, గిరిజనేతరులకు సాధారణ పట్టాలతో పాటు 3.5 వేల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పామాయిల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. రిటైల్ రంగంలోకి విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపారాలు రావడం వల్ల 18 కోట్ల మంది చిన్న వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ధమ్మపేట ప్రాంతంలో డిగ్రీ కాలేజీ, ఐటీఐ, నూతన ఆర్టీసీ బస్ స్టాండ్, ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని, సీతారామ ప్రాజెక్టు భూబాధితులకు 2013 చట్టం ప్రకారం ఎకరానికి 30 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండా పాతైనా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి సలీం, సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమాలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, ఎస్.కె ఫహీం, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, రత్నకుమారి, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు ప్రజాసంఘాల నాయకులు ములకలపల్లి మండల కార్యదర్శి ఎండి యూసఫ్, సిపిఐ మండల నాయకులు నారటి రమేష్, వీరు, అనుముల సాయి పువ్వాల లలిత రావు ఎస్.కెజబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం..

**- బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులు**



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 12(నినాదం):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ బూత్ కమిటీల నిర్మాణ సమావేశాలు బుధవారం నిర్వహించారు. పీసీసీ అబ్జర్వర్ హవీజ్ ఖాన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడుపానుగోతురాంలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా జాటోతు నెహ్రూ, 3వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా అనంతగిరి శ్రీను,4వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా షేక్ యాకుబ్ పాషా,5వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా బోడ రవి, 6 వ బోడ రమేష్ నాయక్,7 వ వార్డ్ బంక ప్రమోద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు కీలకంగా పనిచేయాలని,ప్రతి బూత్‌లోపార్టీకార్యకర్తలనుసమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము,జాటోతు సురేష్,తిరుపతి,జియో రమేష్,పానుగోతు రాములు,కోఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్నతో పాటు కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష్, షేక్ తాజోద్దీన్,అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి బిక్షపతి,కరణ్ సింగ్,బోడ రవి, బంక ప్రమోద్,ఆఫ్జల్, గుంటి రవి,తాడూరి రమేష్, లింగన్న, గంధసిరి సోమన్న,మెరుగు సత్యనారాయణ,బోడ శ్రీను,సాజిద్, తగురు శ్రీను, అనంతగిరి రవి, ఉదయ్ నాగేశ్వరరావు,దేవేందర్, బావ్ సింగ్, లాల్ సింగ్, భాషిత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ ఆలయంలో ఆధ్యాత్మిక సందడి

- అమావాస్య చండీహోమం..
- శ్రావణమాస ప్రత్యేక పూజలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

**భీమదేవరపల్లి ఆగస్టు 12 (నినాదం):** కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమావాస్యను పురస్కరిం చుకుని ఆలయంలో చండీహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, శ్రావణమాస ప్రత్యేక పూజలు, వీరభద్రస్వామి మాలా ధారణ కార్యక్రమాలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఆలయ అధికారులు ఆహ్వానించారు. అమావాస్య సందర్భంగా నిర్వహించిన చండీహోమంలో గ్రామ ప్రజలు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అలాగే శ్రావణమాసంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, వీరభద్రస్వామి మాల, మాలాధారణ కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్‌రావు ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రావణమాస ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.





## జాప్యం లేకుండా పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి

**టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్**

**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్‌కు టిజేఎఫ్ వినతి**

**ఖమ్మం ప్రతినిధి,ఆగస్టు 12:(నినాదం )** గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారా యణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద, మీడియం, చిన్న పత్రికలు, చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులుకు జిల్లా కేంద్రాలలో, మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజక వర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్రస్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్ కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్న బోయిన సాంబశివ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రా నిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందుల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామి శెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, ఎస్వీ రెడ్డి, రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గోవిందు, రోసి రెడ్డి,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాధవి, కిరణ్మయి, పెంటి వెంకటేశ్వర్లు, మోహన్, సాయి, గౌరీ శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి: యానాల దామోదర్ రెడ్డి

**వలిగొండ, ఆగస్టు 12 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలను తిప్పి కొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని దుప్పెల్లి గ్రామంలో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరు చేస్తుందని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగడం వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరణ చేస్తు దేశాన్ని పెట్టుబడి దారుల చేతుల్లో తాకట్టు పెట్టె ప్రయత్నం చేస్తుందని, వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజా వ్యతిరేక విదానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, స్థానిక సర్పంచ్ జావిద్ పాష, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, ఎండి నయీమ్, పోలేపాక యాదయ్య, పులి పలుపుల మల్లేశం, నరిగే యాదయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**వలిగొండ, ఆగస్టు 12 (నినాదం):** మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మెరకు బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ దేశ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తుందని, అందుకు ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులని వారందరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, బిసి సంఘం నాయకులు సాయిని యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు యాదగిరి, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు, రాస వెంకట్, మైసొల్ల రామనర్సు, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల మచ్చగిరి, నాగరాజు, రంజిత్ రెడ్డి, లోడే లింగస్వామి గౌడ్, వెంకటేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ పథకాలు వారికి అందించాల్సిన

# బాధ్యత అధికారులపై ఉంది

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య**



**నలగొండ ప్రతినిధి ఆగస్టు 12( నినాదం ):** షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి అభివృద్ధి కి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పకడ్బందీగా అమలు కావాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆదిత్య భవన్లో కమిషన్ సభ్యులతో కలిసి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాలలో ఎస్సీ ,ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. మాట్లాడుతూ ఎస్ సి ల కై వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కాగా వినియోగించాలని,దారి మళ్లించవద్దని, ఒకవేళ దారి మళ్ళి ఇస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు . ఆవాసాలలో చేపట్టేందుకు మంజూరైన పనులు ఇతర పనులకు మళ్లించకూడదన్నారు. ఎక్కడైనా సబ్ ప్లాన్ నిధులు మిగిలిపోతే తిరిగి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రోడ్లు, ఇతర పనులు చేపట్టాలన్నారు. ఉద్యోగాలు, ప్రమోషన్లలో ఎస్సీ ,ఎస్టీలకు తప్పనిసరిగా ఆర్ఓఆర్ అమలు చేయాలని, ఈ విషయంలో అన్యాయం జరిగితే కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. ఎంపీ నిధులు నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ఎస్ డి ఎఫ్ నిధులను రిజర్వేషన్ ప్రకారం కేటించాలన్నారు. మిర్యాలగూడ డివిజన్లో శూన్యపహాడ్, గణేష్ పహాడ్ రోడ్డు వ్యవహారాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు .జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులకు సంబంధించి కోర్టు కేసులు జాప్యం లేకుండా పరిష్కరించాలని , శిక్షల శాతాన్ని పెంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించారు. కమిషన్ కు నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ దాడుల కేసుల్లో బాధితులకు అందించాల్సిన కోటి 89 లక్షల రూపాయల పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తామని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు తెప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు . రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ ల పై దాడుల కేసుల పరిష్కారం, డ్రగ్స్ అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ శాఖలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేకూర్చేందుకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటిస్తున్నదని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కి ఇతర రాష్ట్రాలలో సైతం ఎస్సీ, ఎస్టీలపై అధ్యయనం చేయడం జరిగిందని అన్నారు, ఈ సమావేశం ప జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, డిటిడిఓ కమలాకర్ ,డి.ఎఫ్.ఓ రాజశేఖర్, డిఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు,డిఎస్పీలు, పాల్గొన్నారు.

## నీటి నిల్వలపై సమగ్ర నివేదిక అందించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు12(నినాదం):** సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల నీటి నిల్వలపై సమగ్ర నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, మిషన్ భగీరథ వ్యవసాయ శాఖలతో నీటి లభ్యత, పంటల సాగుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో నీటి నిల్వలు, మంచినీటికి నీటి నిల్వలు, ఆయకట్టు పరిధిలోని సాగునీటి అవసరాలపై సమగ్ర నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల వారీగా ప్రస్తుత నీటి నిల్వలు, ఇన్ఫ్లో, అవుట్ఫ్లో, ఆయకట్టు పరిధి, రైతుల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించి, నీటి లభ్యత, భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు సాగునీటి వినియోగంపై తగిన మార్గదర్శకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో నీటి కొరత వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పంటల మార్పిడి మరియు వైవిధ్యీకరణ చేపట్టేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ఇతర లాభదాయక పంటలు మరియు ఉద్యానవన పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మితో పాటు ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ, ఉద్యాన వన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**రెండు కుటుంబాలకు మనోధైర్యం కల్పించిన సంఘాల నేతలు**



**భీమదేవరపల్లి ఆగస్టు 12 (నినాదం):** భీమదేవరపల్లిమండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రేణుకుంట్ల శాంతికుమార్ తండ్రి రేణుకుంట్ల జాన్, ముల్కనూరు గ్రామానికి చెందిన జెమినీ ఎలక్ట్రాన్ మీడియా రిపోర్టర్ కోల రమేష్ తండ్రి కోల వెంకటాద్రి ఇటీవల మృతి చెందడంతో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు వారి కుటుంబాలను పరామర్శించారు. ముత్తారం గ్రామంలో జాన్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం ముల్కనూరు గ్రామానికి చేరుకుని కోల వెంకటాద్రి కుటుంబ సభ్యులను, ఆయన కుమారుడు రిపోర్టర్ కోల రమేష్ను పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిందారుపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, పీపుల్స్ డైరీ రాష్ట్ర కోఆర్డినేటర్ కండె రమేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, జనగాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి పరకాల పర్యటనకు

# పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉన్నతాధికారులతో సమీక్ష**



**హనుమకొండ, ఆగస్టు 12, (నినాదం):** ఈ నెల 16న పరకాల పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారదలతో కలిసి రెండు జిల్లాల ఉన్నతాధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలు, ప్రజాప్రతినిధుల రాకపోకలు, బారికేడింగ్, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, భద్రతా చర్యలు, హెలిప్యాడ్, తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో అధికారు లు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రవి, గణేష్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్‌డీవోలు, జెడ్పీ సీఈవోలు, పోలీస్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక, ట్రాన్స్‌పోర్ట్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరులో ఐదు నెలల శిశువు మృతి



**ఆలేరు, ఆగస్టు 12 (నినాదం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సాయి శ్రీ చిన్నపిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదు నెలల శిశువు మృతి చెందిన సంఘటన జరిగింది. ఆలేరు ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం సింగారం గ్రామానికి చెందిన మందుల అనిల్, పద్మ దంపతుల కుమార్తె తన్వికు జ్వరం, జలుబు ఉండటంతో మంగళవారం సాయంత్రం ఆసుపత్రికి తీసుకువచ్చారు. బుధవారం ఉదయం శిశువుకు జ్వరం తీవ్రం కావడంతో తల్లిదండ్రులు మళ్లీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో శిశువు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శిశువుకు సరైన వైద్యం అందకపోవడం వల్లే మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వారి ఆందోళనకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శిశువు మృతిపై ఆలేరు పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఆలేరు ఎస్సై వినయ్ తెలిపారు.

## కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దల్ సింగ్



**డోర్నకల్ /మరిపెడ (నినాదం)** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది..బూత్ కార్యదర్శిగా పానుగోత్ దల్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం దల్ సింగ్ మాట్లాడుతూ కష్టపడ్డందుకు ఫలితం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు పార్టీకి కష్టపడి పనిచేసి మంచి పేరు తీసుకొస్తాను అన్నారు. నన్ను నమ్మి నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఎన్నికకు సహకరించిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రాంలాల్, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

## పెన్షన్ దరఖాస్తులో వయోవృద్ధుల ఆప్షన్ చేర్చాలి

**సీపీఎం నేత అనంత ప్రకాష్**



**కోదాడ,ఆగస్టు 12(నినాదం)::** పెన్షన్ దరఖాస్తు ఫారంలో వయోవృద్ధుల ఆప్షన్ చేర్చకపోవడం వృద్ధులను అవమానించడమేనని సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ఆరోపించారు. 57 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, దరఖాస్తు ఫారంలో వయోవృద్ధుల ఆప్షన్ లేకపోవడంపై ఆయన ప్రశ్నించారు. ఇది అధికారుల తప్పిదమా.. లేక ప్రభుత్వ ఉద్దేశపూర్వక చర్యనా అని నిలదీశారు. ఇప్పటికైనా దరఖాస్తు ఫారంలో వయోవృద్ధుల ఆప్షన్‌ను చేర్చి సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వలిగొండ, ఆగస్టు 12 (నినాదం):** నేడు మండలంలోని 33/11 కేవి వేములకొండ సబ్ స్టేషన్ పరిధిలోని వేములకొండ, వెంకటాపురం, ముద్దాపురం, గోపురాజుపల్లి, దుపెల్లి గ్రామాలకు 33 కేవి లక్ష్మాపురం ఫీడర్ విద్యుత్ లైను మరమ్మతుల కారణంగా నేటి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3 ఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ ఏఈ జే. నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగ దారులు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.



## సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

**కోదాడ,ఆగస్టు 12(నినాదం):** కోదాడ రూరల్ మండలంలోని దొరకుంట గ్రామం నెమలిపురి కాలనీలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్/కాలేజీలో 'సురక్షిత తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఎస్ఐ ఎస్కే. యాకూబ్ ఆన్‌లైన్ రుణాలు, ఉద్యోగ మోసాలు, ఫోటో మార్ఫింగ్, బెట్టింగ్ యాప్‌లు, తెలియని లింకులు, ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# మోతేలో దారుణం..

- దంపతులను హతమార్చి పూడ్చివేత?
- నాట్లు వేసే కూలీల సమాచారంతో వెలుగులోకి ఘటన
- మృతులు బీక్యాతండాకు చెందిన నాగు, బూబాగా గుర్తింపు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహా






**మోతే,ఆగస్టు 12(నినాదం):** భార్యాభర్తలను హత్య చేసి మట్టిలో పూడ్చిన ఘటన సూర్యాపేట జిల్లా మోతే మండలంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. నాట్లు వేసే కూలీలు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ లచ్చిరెడ్డి, తహసీల్దార్ ఎం.వెంకన్న కలిసి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో పూడ్చిన మృతదేహాలను వెలికితీశారు.అనంతరం ఎస్పీ నరసింహ విలేకరులతో మాట్లాడుతూ మృతుల వివరాలను వెల్లడించారు.

మండల పరిధిలోని బీక్యాతండాకు చెందిన హలావత్ నాగు (53), హలావత్ బూబా (46) దంపతులుగా గుర్తించినట్లు తెలిపారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారికి వివాహాలు జరిగినట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా దంపతులు తండాను విడిచి మోతే మండల కేంద్రానికి వచ్చి కిరాయి ఇంట్లో నివసిస్తున్నారని తెలిపారు. తండాకు వెళ్లి తిరిగి రావడం ఇబ్బందిగా ఉండడంతో మండల కేంద్రంలోనే ఉంటూ వివిధ రైతుల భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు.గుర్తుతెలియని వ్యక్తులు దంపతులను హత్య చేసి మృతదేహాలను పూడ్చిపెట్టినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. నిందితులను గుర్తించి పట్టుకుంటామని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, తాసిల్దార్ వెంకన్న, ఎస్సై లచ్చిరెడ్డి ఉన్నారు.



## అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం

**కోదాడ,ఆగస్టు 12(నినాదం):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అమావాస్య సందర్భంగా నిర్వహించిన మహామృత్యుంజయ హోమంలో గుడిబండ గ్రామానికి చెందిన కోదాడ సహకార సంఘ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి--రమాదేవి దంపతులు, వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి నుంచి ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణలో భాగంగా 31వ వారం కార్యక్రమం జరిగింది. అనంతగిరికి చెందిన ఉపసర్పంచ్ గవిని రామకృష్ణ--రేణుక దంపతులు దాతలుగా వ్యవహరించారు. ట్రస్ట్ అధ్యక్షులు కొండపల్లి వాసు, సభ్యులు పందిరి వీరయ్య గురుస్వామి, కక్కిరేణి రామారావు, ప్రభాకర్, చలిగంటి లక్ష్మణరావు, పాలిక నరసింహారావు, మార్తి వెంకటేశ్వర్లు, గవిని శ్రీను, భూక్యా రవీందర్, దండు రమేష్, జె.రాము, పి.నరసింహారావు తదితర స్వాములు పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.



## మంగాపురంలో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర

**భక్తిశ్రద్ధలతో పూజలు.. ఆనందోత్సవాలతో పాల్గొన్న భక్తులు**

**తల్లాడ, ఆగస్టు 12 (నినాదం)** తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో బుధవారం సాయంత్రం శ్రీరామ హృదయ కలశ యాత్ర పూజా కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరాముని నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కలశ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఎంతో ఆనందోత్సాహాలతో యాత్రలో పాల్గొని, శ్రీరామ నామస్మరణ చేస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తి భావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ నూతన పాలకవర్గ సన్మానం

**ఖమ్మం, ఆగస్టు 12 (నినాదం)** ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీసులో నూతనంగా ఎన్నుకోబడిన క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ పాలకవర్గానికి ఘన సన్మానం జరిగింది. గ్రానైట్ మార్కర్ యూనియన్ గౌరవ సలహాదారులు నరేంద్ర ఆదేశాల మేరకు, ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ నూతన ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి మధు, వైస్ ప్రెసిడెంట్ కుంట శీను, సెక్రటరీ చింతల ఉపేందర్‌లతో పాటు మిగతా పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**డ్రైవర్ల యూనియన్‌కు ఎల్లవేళలా అండగా ఉంటాం: గౌరవ సలహాదారులు నరేంద్ర**

ఈ సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ గౌరవ సలహాదారులు నరేంద్ర మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. లారీ డ్రైవర్ల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం తమ యూనియన్ అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఏ కష్టం వచ్చినా మా యూనియన్ తోడుంటుంది: ప్రెసిడెంట్ కిషన్**

గ్రానైట్ మార్కర్ యూనియన్ ప్రెసిడెంట్ కిషన్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో క్వారీ లారీ డ్రైవర్లు ఎదుర్కొనే ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా, ఏ కష్టం వచ్చినా మా యూనియన్ ఎల్లప్పుడూ మీకు కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గ్రానైట్ మార్కర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్లు పాషా, భద్రం, ట్రెజరర్ సైదులు, సెక్రటరీ జానీ, ట్రెజరర్-2 రామ్మూర్తి, జాయింట్ సెక్రటరీ నరసింహారావు, ఈసీ మెంబర్ వెంకటేశంతో పాటు ప్రతినిధులు రమేష్, రఘు, గంగరాజు, నరహరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పచ్చదనం పరిమళం..

**కొత్తగూడెం సెయింట్ ఆండ్రూస్ ప్రాంగణంలో 100 మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం**

- టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- అదనపు కలెక్టర్ వేణుగోపాల్
- కమల రాణి కొచ్చెర్ల సారథ్యంలో విజయవంతం

**కొత్తగూడెం, ఆగస్టు 12 (నినాదం)** కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ సమీపంలో ఉన్న సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బృందం ఘనంగా 100 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. సమాజం పట్ల బాధ్యతగా, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటపుల్లయ్య, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య విశిష్ట అతిథులుగా హాజరై మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి కాపాడాలని ఈ సందర్భంగా అతిథులు పిలుపునిచ్చారు.



అత్యంత ఉత్సాహంగా ప్రముఖులు, పాఠశాల కమిటీ భాగస్వామ్యం

ఈ పచ్చదనం కార్యక్రమంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తరపున డిప్యూటీ డివిజనల్ ఆర్గనైజేషన్ ఆఫీసర్ జితేంద్ర ఫణి, మాస్టర్ పార్టనర్ బిజినెస్ అసోసియేట్ రామగోపి, బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కులతో పాటు పలువురు అడ్వైజర్లు, బిజినెస్ అసోసియేట్లు పాల్గొన్నారు. వీరితో పాటు సీఎస్ఐ చర్చి పాస్టర్ అభిజిత్, సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రవి రత్నరాజు, కమిటీ సభ్యులు వినయ్, మల్లికార్జున్, చందు, కావ్య, జోత్స్న, కిరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

**కమల రాణి కొచ్చెర్ల సారథ్యంలో విజయవంతం -- ప్రశంసల జల్లు**

ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి టాటా ఏఐఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్ కమల రాణి కొచ్చెర్ల ముఖ్య నిర్వాహకురాలిగా వ్యవహరించారు. సమాజ హితం కోసం సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన కమల రాణిని, సహాయ సహకారాలు అందించిన కమిటీ సభ్యులను హాజరైన అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

## వలిగొండ ఫోటో వీడియో గ్రాఫర్ నూతన కమిటీ ఎన్నిక

**వలిగొండ, ఆగస్టు 12 (నినాదం):** మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎలక్షన్ ను జిల్లా కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, అప్పం అంబరీష, కొంపల్లి విజయ్ కుమార్, తాటి రమేష్, బల్లెపు కృష్ణ ల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా బొమ్మగాని వెంకటేష్, అధ్యక్షులుగా కొండూరు రమేష్, ఉపాధ్యక్షులుగా జువ్వగాని సుమన్, ప్రధాన కార్యదర్శిగా అవనగంటి శ్రీరామ్, కోశాధికారిగా బల్లపు కృష్ణ సామి, సహాయ కార్యదర్శిగా మిర్యాల వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా చిట్టబోయిన తిరుమలేష్, కుటుంబ భరోసా ఇంచార్జ్ కొంపెల్లి విజయకుమార్, కార్యవర్గ సభ్యులుగా వెలిమినేటి రమేష్, గుండు ఉదయ్ కుమార్, దంతూరు వెంకటేష్, బద్దం అయ్యప్ప లను మండల కమిటీ సభ్యులందరి ఓటు హక్కుతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

